


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 01 మే 2025 పేజీలు : 04


# దోస్త్ మేరా దోస్త్..!

**-తెలంగాణ సీఎం ఎన్.రేవంత్‌రెడ్డి, ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆత్మీయ ఆలింగనం**

**-గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికిన ఆర్థిక మంత్రి**



తెలంగాణ సీఎం ఎన్.రేవంత్‌రెడ్డి ఇతర నాయకులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



తెలంగాణ సీఎం ఎన్.రేవంత్‌రెడ్డితో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

పాతమిత్రులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చాలా కాలం తరువాత కలుసుకున్నారు. మాజీమంత్రి టీడీపీ సీనియర్‌నేత దేవినేని ఉమామహేశ్వర రావు తనయుడి వివాహ వేడుకల్లో పాల్గొనడానికిగాను తెలంగాణ సీఎం ఎన్. రేవంత్‌రెడ్డి బుధవారం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రాగా గన్నవరం విమానాశ్రయంలో తన మిత్రుడికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలుకరించుకున్నారు.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రిలోకి అనుమతి..?

**- ఎపి హై కోర్టులో ఉత్తర్వులు**

**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో**



వైసిపి నేత తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు అనుమతిస్తూ విజయవాడలోని ఏపి హై కోర్టు బుధవారం తీర్పుఇచ్చినట్లు తెలియవచ్చింది. ఈమేరకు తీర్పులో జిల్లా పోలీసు అధికారులను ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు సమాచారం. తాడిపత్రిలో నివాసం ఉంటూ తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తిరగవచ్చని, హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు తెలియవచ్చింది. అయితే పెద్దారెడ్డి నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఆరు వాహనాలకంటే ఎక్కువ వాడరాదని, తదితర కొన్నినిబంధనలను కూడా హైకోర్టు తీర్పులో స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే హైకోర్టు తీర్పుకు సంబంధించి అధికారికంగా తాడిపత్రి నాయకులకు న్యాయవాదులకు అందాల్సి ఉంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని తాడిపత్రిలో పర్యటించేందుకు అనుమతించినట్లు ఆ మేరకు హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు వైసిపి నాయకుల్లో చర్చ జరుగుతోంది. అధికారికంగా పూర్తి వివరాలు రావాల్సి ఉంది.












# ఆర్డీటీ సమస్య పరిష్కారం కోసం కేంద్ర హోం మంత్రిని కలిసిన మంత్రి సత్యకుమార్..



ఆర్ డి టి సమస్యపై కేంద్ర హోమ్ మంత్రితో చర్చిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ. ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్‌కి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వద్దకు తీసుకెళ్లిన సంగతిని మంత్రి గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు, కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డీటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం , పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని , దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు , రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్ డి టి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రి కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు.

# సీఎం చంద్రబాబు దృష్టికి ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏ అంశం

**- సీఎంని కలిసి వివరించిన ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు**

**- ఆర్డీటీకి నిధులు ఆగితే ఎంత నష్టమన్నది వివరించిన ఎమ్మెల్యేలు**

**- ఈ అంశంపై ఢిల్లీకి లేఖ రాస్తానని, వ్యక్తిగతంగా మాట్లాడతానన్న సీఎం చంద్రబాబు**



సీఎంకు ఆర్డిటిపై వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యేలు

**అనంతపురం, ఏప్రిల్ 30(ప్రభాతవార్త బ్యూరో)**

గత కొన్ని రోజులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆందోళన కల్గిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) ఎఫ్.సి.ఆర్.ఏ అంశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు(కళ్యాణ్ దుర్గం), దగ్గుబాటి ప్రసాద్(అనంతపురం అర్బన్), బండారి శ్రావణి (సింగనమల) లు విజయవాడలో బుధవారం ముఖ్యమంత్రిని కలిశారు. జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి.. ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగడం వలన తలెత్తే ప్రమాదం గురించి సీఎంకు వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కోసం ఆర్డీటీ ఎంతో చేస్తోందని ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, సురేంద్ర, శ్రావణి, ప్రసాద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సంస్థ కార్యకలాపాలు ఆగితే వేలాది కుటుంబాలు ఇబ్బంది పడుతాయని అంతేకాకుండా 3వేల మంది ఉద్యోగాలు కోల్పోతారని కాలువ శ్రీనివాసులు తెలిపారు. చాలా కుటుంబాలు ఆర్డీటీ మీద ఆధారపడ్డారని.. ప్రస్తుతం పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించే పథకం కూడా ఆగిపోతుందన్నారు. మొత్తం అన్ని అంశాలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆర్డీటీ గురించి నాకు కూడా బాగా తెలుసునని.. నిస్వార్థంగా సేవలందించే ఆ సంస్థకు నిధులు ఆగకుండా చూస్తామన్నారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు వ్యక్తిగతంగా కూడా మాట్లాడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అంతే కాకుండా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా మీరంతా ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షాని కలిసి పరిస్థితిని వివరించాలన్నారు. ఆర్డీటీని మరోసారి ఎఫ్.సి.ఆర్.ఏ కోసం దరఖాస్తు చేసుకోవడమా లేక మరో మార్గమా అన్నది చూడాలన్నారు. అప్పటి వరకు ఆర్డీటీ నిధుల వినియోగానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు కాలువ శ్రీనివాసులు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డీటీ సేవలు ఎప్పటిలానే కొనసాగుతాయని.. ఇందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో చాలా సానుకూలంగా ఉన్నారని.. ఇదే అంశంపై పరిటాల శ్రీరామ్ గతంలో రెండు సార్లు ఢిల్లీ వెళ్లి మాట్లాడారన్నారు. త్వరలోనే అందరూ మంచి వార్త వింటారని ఎమ్మెల్యే సునీత అన్నారు...



ఆర్డిటి కి సంబంధించి ఎమ్మెల్యేలతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు

# పరిశ్రమల స్థాపన ద్వారానే ప్రగతి సాధ్యం

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా , ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిఐఈపిసి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆయాపట్టుగా ఉన్న పరిశ్రమ రంగాన్ని మరింత అభివృద్ధిపథంలోకితీసుకురావాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలన్నారు.. పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్‌లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. శ్రీ విశ్వకర్మ యోజన పథకం కింద పట్టణ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అమలుపై గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, ఎల్ డి ఎం రమణ కుమార్, కర్మగారాల శాఖ అధికారి కే కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి, డిక్కి ప్రతినిధి వెంకటరమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బెస్ట్ యూనివర్సిటీ టీం.

# కర్ణాటక రాజధానిలో గోరంట్ల“బెస్ట్ యూనివర్సిటీకి...బెస్ట్ మైలేజ్“..!!

**- అంతర్జాతీయ సదస్సులో మెరిసిన బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం**

**- అత్యుత్తమ అధ్యాపక అవార్డులు యూనివర్సిటీకి సొంతం**

**- వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పదిమందికి ఆ సమావేశంలో దక్కిన అవార్డులు**

**- అత్యుత్తమ ఫలితాలతో దూసుకుపోతున్న గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ**

వివరాలు 4 లో...







02ATP27_02ATP27.qxd 30-04-2025 PM 10:36 Page 1



## 10 ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు

**లేపాక్షి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నీలం సంజీవరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో డిఇఒ ఆదేశాల మేరకు పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ నాగరాజు, ఎంఈఓ 2 కుళ్లాయప్పలు బుధవారం తెలిపారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా విద్యార్థులందరికీ ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.మండలంలోని పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మద్దిపిలో పౌర హక్కుల పై అవగాహన

**లేపాక్షి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



పౌర హక్కుల పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మద్దిపి గ్రామంలో డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి, ఏఎస్ఐ సర్ఫుద్ది న్ పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల పై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కులవివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ,ఎస్టీలపై కుల వివక్షత చూపించడం, వారిని కులం పేరుతో దూషించడం సరికాదని తెలియజేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలుంటాయన్నారు. కావున గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా జీవించాలని తెలియజేశారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మామడూరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తాసిల్దార్

**బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మామడూరు ఆర్డిటీ పాఠశాలలో తహసీల్దార్ అర్ సుమతి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవంను జరుపుకున్నారు ఈ సందర్భంగా సుమతి ప్రసంగిస్తూ గ్రామాల యందు ప్రజలంతా సమానంగా జీవించాలని కుల మత ద్వేషాలు మానుకొని అందరూ సమానంగా అన్నదమ్ముల మాదిరిగా ప్రశాంతంగా జీవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుమతి ఎంపీడీవో నందకిషోర్ ఆర్ ఐ నాగిరెడ్డి వీఆర్వోలు పోలీస్ సిబ్బంది సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సర్వేలు వేగవంతం చేయండి ఎంపీడిఓ నంద కిషోర్

**బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని ఎస్ కొండాపురం సచివాలయం ను ఎంపిడి ఓ నంద కిషోర్ అకస్మిక తనిఖీ నిర్వహించారు రికార్డులను పరిశీలించి అనంతరం సచివాలయ సిబ్బంది కి సూచిస్తూ సర్వేలు మన మిత్ర సిటిజెన్ ఈకేవైసి సర్వేలను వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

## పేట ఆలయంలో ప్రత్యేక పూజలు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో స్వామివారి, మహావిష్ణువు సమేత అష్టలక్ష్మి

అక్షయ తృతీయ సందర్భంగా బుధవారం పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో, లేపాక్షి రోడ్ లో వెలిసిన శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పేట ఆలయంలో స్వామివారికి వివిధ అభిషేకాలను నిర్వహించి పుష్పాలతో అలంకరించారు. అనంతరం ఆలయంలో మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో శ్రీ మహా విష్ణువు సమేత కొలువుదీరిన కష్టాల లక్ష్మీ దేవతలకు ప్రత్యేక అలంకరణలు నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాలకు పెద్ద సంఖ్యలో వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తున్న డాక్టర్ తలారి రంగయ్య వైసిపి పార్టీ నూతన అనంతపురం జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి ఎన్నిక

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**


బోరంపల్లి బండి రామిరెడ్డి ఫైల్ ఫోటో

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన బండి రామిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా,ఎంతో క్రమశిక్షణతో పార్టీ బలోపేతం కోసం,నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తను,నేను పార్టీ కోసం పనిచేసిన తీరును గుర్తించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నన్ను అనంతపురం వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శిగా కళ్యాణదుర్గం నియోజకవర్గం బోరంపల్లి గ్రామానికి చెందిన బండి రామిరెడ్డి ని నియమించినందుకు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి మరియు ప్రత్యేకంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త గౌరవనీయులు డాక్టర్ తలారి రంగయ్య కి,అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి కి వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి కి వైసిపి నేత ఉమామహేశ్వర నాయుడు కి,నాకు పదవి రావడానికి సహకరించిన వైఎస్ఆర్సిపి నాయకులకు నా కృతజ్ఞతలు... తెలియజేస్తున్నాను.

## ఘనంగా శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు.

**కనేకల్లు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా కనేకల్ మండల కేంద్రం మండల కేంద్రంలో గల శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం శ్రీ బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు విశ్వనాథ శాస్త్రి ఈ సందర్భంగా ఉదయం వేదావతి హగరి నుండి గంగను తెచ్చి స్వామివార్లకు అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వీరభద్ర స్వామి రూపంలో ఉన్న శ్రీ బసవేశ్వర ప్రవచనాలు ప్రజలకు తెలిపారు. పట్టణం ప్రధాన విదుదలకుండా కలిశాలతో ఊరేగించారు ఈ పూజ కార్యక్రమంలో వేలూరి మరియప్ప వేలూరి బసవరాజు ముత్తుస్వామి అశోక్ కుమార్ మంజునాథ వీరశైవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర కేజీల బంగారు వాసవి మాత విగ్రహం

### నేటి నుంచి వాసవి జయంతి ఉత్సవాలు

### 3న మంత్రి టిజి భరత్ రాక



ఆహ్వాన పత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

**హిందూపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

హిందూపురం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు దక్షిణాసియాలోనే ఎక్కడలేని రీతిలో ఒక అద్భుతమైన ఘనత సాధించారు. రెండున్నర కేజీల బరువున్న స్వచ్ఛమైన బంగారంతో తయారైన శ్రీ వాసవి మాత చర విగ్రహం ఆర్యవైశ్య దాతల సహకారంతో కేవలం ఏడాదిన్నర కాలంలో తయారు చేయించారు. మంగళవారం అక్షయ తృతీయ సందర్భంగా బంగారు విగ్రహం బెంగళూరు నుంచి హిందూపురానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, కార్యదర్శి కెపి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మే 1వ తేదీన వేడుకలు ప్రారంభం కానున్నాయి. 2వ తేదీన లక్ష గాజులతో శ్రీ వాసవి బృందం వారిచే అమ్మవారికి పూజలు, గోపూజ, 3 తేదీన రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ హిందూపురం వస్తున్నారు. సువర్ణ వాసవి మాత చర విగ్రహావిష్కరణ మంత్రి చేతుల మీదుగా జరగనుంది. అదేవిధంగా 800 మంది మహిళలకు ఒడిబియ్యం కార్యక్రమం ఉంటుందని చెప్పారు. 4న మంత్రి సవితమ్మ, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు విచ్చేస్తారని చెప్పారు. అదే రోజు సాయంత్రం 102 రకాల పిండివంటలతో నైవేద్యం సమర్పణ, 5 తేదీన ఉదయం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరై స్వర్ణ పుష్పాభిషేకం చేస్తారు. 7వ తేదీన శ్రీ వాసవి జయంతి సందర్భంగా పట్టణంలో ఆర్యవైశ్యుల ద్విచక్ర వాహన ర్యాలీ, సాయంత్రం శ్రీ వాసవి ఉత్సవ విగ్రహంతో పాటు నూతన బంగారు స్వర్ణ విగ్రహంతో ర్యాలీ ఉంటుందని భక్తులందరూ తరలివచ్చి మాత కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ అమ్మవారి ఆలయం నిర్వహించి 85 ఏళ్ల గడిచిన సందర్భంగా స్వర్ణ కవచ విగ్రహం తయారు చేయాలని ఏడాదిన్నర కిందట తలంచితే వెనువెంటనే దాతలు ముందుకు వచ్చి కలసాకారం చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు శ్రీ శరణు బసవేశ్వరుడు

### ఘనంగా 893 జయంతి వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**


ప్రసంగిస్తున్న సంఘం అధ్యక్షులు వీరభద్రప్ప

సమ సమాజ స్థాపనకు 12వ శతాబ్దం లోనే కృషిచేసిన యుగపురుషుడు శ్రీ శరణు బసవేశ్వరుడు అని కర్ణాటక లోని తుమకూరు నుంచి ఇక్కడికి విచ్చేసిన ముఖ్య అతిధులు సిద్ధరామయ్య, కుమారస్వామి కొనియాడారు. హిందూపురం వీరశైవ సంఘం అధ్యక్షు లు ఎ. వీరభద్రప్ప, కోశాధికారి సంపత్, శ్రీ అక్క మహాదేవి మహిళా సంఘం అధ్యక్షురాలు ముద్దమ్మ తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం బసవన్న 893 జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. మెయిన్ బజార్ లోని శ్రీ బసవేశ్వర శివాలయంలో విశేష అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో తుంకూర్ నుంచి వచ్చిన ప్రవచన కారులు బసవన్న సందేశాలను వినిపించారు. మహామంత్రిగా ఆనాడున్న బసవేశ్వరుడు భోగభాగ్యాలను త్యజించి బడుగు బలహీన అనగారిన వర్గాల కోసం సామాన్య మానవుడిలా వారితో కలిసి సహజీవనం చేశాడని గుర్తు చేశారు. అంటరానితనాన్ని రూపుమాపి పేద ధనిక అనే తేడా లేకుండా మానవులంతా ఒకటేనని చాటి చెప్పాడని అన్నారు. లింగాయత్ ధర్మాన్ని స్థాపించాడనిఅన్నారు. పురుషులతో మహిళలు కూడా సమానమే నని చెబుతూ సతీసహగమనాన్ని అడ్డుకొని వితంతు వివాహాలను జరిపించా డని అన్నారు. వీరేశలింగం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలగు ఎందరో మహాపురుషులకు ఆదర్శనీయుడిగా నిలిచాడని గుర్తు చేశారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వీరశైవ లింగాయతుల్లో ఐక్యత మరింత రావలసిన ఆవశ్యకతను వివరించారు. బసవన్న జయంతి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈతరహా చేయాల్సిన అవసరంఉందన్నారు. అనంతరంభక్తులకు అన్నసంతర్పణచేశారు. కార్యక్రమంలో సంఘంప్రతినిధులు ఎస్బి మల్లికార్జున, మంజునాథ్, బండేరుద్రప్ప,సంజయ్, రమేష్, జీర్ల ప్రకాష్, ఈశ్వరప్ప, బసవరాజ్, మహేష్ శివప్రకాష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ బసవేశ్వర ఆలయం నుంచి బసవన్న చిత్రపటంతో ఊరేగింపు కార్యక్రమం మెయిన్ బజార్ మొదలగు ప్రధాన రహదారుల్లో సాగింది.


హాజరైన వీరశైవులు

## నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

**డి.హిరేహాళ్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**


భౌతికకాయంకు పూలమాల వేసి నివాళులర్పించిన వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప సూచనల మేరకు ఉపాధ్యక్షులు మలకన్న మృతురాలు వాల్మీకి పుట్టమ్మ (85) భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాయదుర్గం పట్టణం పై తోట ఏరియాకు చెందిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉప కోశాధికారి పై తోట రఘు మాతృమూర్తి మంగళవారం రాత్రి ఆకస్మిక మరణించిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మరణ వార్త సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులకు సమాచారం అందించడంతో సలహాదారులు తలారి రాజప్ప సభ్యులు, మిత్రులతో కలిసి మృతురాలి స్వగృహం కు చేరుకొని నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. పెద్దవిడ మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పుట్టపర్తిలో పర్యటించనున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి గురువారం పట్టణంలో పర్యటించనున్నారు. స్థానిక ఎస్ బి ఐ రోడ్డులో మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై పింఛన్లు పంపిణీ చేస్తారు. అనంతరం 9 గంటలకు చిత్రావతి రోడ్ లోని హారతిఘాట్వద్ద చిత్రావతి సుందరీకరణ పనులపై మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ,టూరిజం ఇతర శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగిన ఏర్పాట్లుపై సూచనలు చేస్తారు. తిరిగి 9:30 గంటలకు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ శతజయంతి వేడుకల ఏర్పాట్లపై ఆర్ బ్యాఎస్, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, టూరిజం ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.ఉదయం 11 గంటలకు మామిళ్ళకుంట క్రాస్ వద్ద టీడీపీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు డాక్టర్ శంకరప్ప వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలిసి హాజరవుతారు.

## పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి...

**డి. హిరేహాళ్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**


పిడుగుపాటుతో మృతి చెందిన ఎద్దు

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కు దుక్కిటెద్దు మృత్యువాతకు గురి కావడంతో రైతు లబోదిబోమన్నారు. బుధవారం డి. హిరేహాళ్ మండలంలోని పాత హడగలి గ్రామంలో గడ్డివాములో కట్టివేసిన బోయ నాగేంద్ర కు చెందిన రూ. 60 వేలకు పైగా విలువచేసే దుక్కిటెద్దు మధ్యాహ్నం పిడుగుపాటుకు మృతి చందడం జరిగింది. బాధిత రైతు ఈ మధ్యనే రూ.1.25 లక్షలు వెచ్చించి దెద్దులను కొనుగోలు చేయడం జరిగిందని ఆ గ్రానికి చెందిన రైతులు వంద్రప్ప తదితరులు తెలిపారు. వర్షాకాలం ప్రారంభ దశలో దుక్కిటెద్దు మృత్యువాత పడడంతో రైతుకు అపార నష్టం సంభవించిందని ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతును ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు తో పాటు గ్రామస్థ లు ప్రభుత్వమును కోరుతున్నారు.

## డిమాండ్ల పరిష్కారం కోసం ఎంఎల్‌హెచ్‌పి.ల వినతి పత్రం

**డి. హిరేహాళ్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**


వైద్యాధికారి శ్రావణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంఎల్ హెచ్‌పిలు

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఎం.ఎల్. హెచ్.పీలు డిమాండ్ చేస్తూ వైద్యాధికారి శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం డి. హిరేహాళ్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం.ఎల్. హెచ్. పి.లు వైద్యాధికారిని కలిసి ఏప్రిల్ 15 నుండి తమడిమాండ్ల పరిష్కారంకోసం నిరవధికసమ్మె చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ జీతాలతో పాటు తమకు ప్రభుత్వం పలురకాల బత్యాలు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఎంతైనఉందని వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ డిమాండ్లు పరిష్కరించే దాకా సమ్మె కొనసాగిస్తున్నట్లు ఎం ఎల్ హెచ్ పి లు వినతి పత్రంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్‌హెచ్‌పిలు మల్లికా ,జవహరి ,సహేరా, అమరావతి ,సుకన్య, భువనేశ్వరి పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

**శెట్టూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**


మిద్దె సుధాకర్ ఫైల్ ఫోటో.

అనంతపురం జిల్లా క్రిస్టియన్స్ జిల్లా కార్యదర్శిగా శెట్టూరు మిద్దెసుధాకర్.కళ్యాణ దుర్గం నియోజకవర్గం మిద్దె సుధాకర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒకసామాన్య కార్యకర్తగా, ఎంతో క్రమశిక్షణతో పార్టీబలోపేతం కోసం, నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తను పార్టీ కోసం పనిచేసిన తీరును గుర్తించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తూ ఎంతో నమ్మకం ఉంచి నన్ను అనంతపురం జిల్లా క్రిస్టియన్స్ కార్యదర్శిగా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మిద్దె సుధాకర్ నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డి మరియు ప్రత్యేకంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త గౌరవనీయులు డాక్టర్ తలారిరంగయ్య అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రాం రెడ్డి. వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ ఎం మోహన్ రెడ్డి. ఉమామహేశ్వర్ నాయుడు.బోయ తిప్పేస్వామి. జడ్పిటిసి మంజునాథ్. మరియు సెట్టూరు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా వైసీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా హనుమంత రెడ్డి, కార్యదర్శిగా ఎర్రి స్వామి నియామకం

**కళ్యాణదుర్గం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**


వైసిపి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాదులను సన్మానిస్తున్న దృశ్యం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కళ్యాణదుర్గం సీనియర్ న్యాయవాది పులి హనుమంత రెడ్డి, జిల్లా కార్యదర్శిగా ఎర్రిస్వామిని నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి, ఎర్రిస్వామి నియామకాలకు సహకరించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త, పొలిటికల్ అడ్వైజర్ తలారి రంగయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన హనుమంత రెడ్డి ఎర్రి స్వాములకు ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అధ్యక్షులు మురళి సీనియర్ నాయకులు ఎల్ఐసి మురళి, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 2న వాహనాల వేలం

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్ మరియు శెట్టురు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో పట్టుబడినటువంటి వాహనాలను 02052025 తేదీన ఉదయం 11.00తిలీ గంటలకు తినిలీ రేవతి ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్ నందు వేలంపాట నిర్వహించదరు. అందులో పట్టుబడిన వాహనాలను ఎవరైనా వేలం పాట పాడలనుకుంటే మొదట 1000 రూపాయలు ధరావత్ చెల్లించి వేలం నందు పాల్గొనవలసిందిగా ఎస్సై నరేంద్ర కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## సత్య సాయి జిల్లాలో సిహెచ్ఓ ల నిరవధిక సమ్మె

### మూడవ రోజుకు చేరింది


ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యం ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**

వైద్య ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్, కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత రెండు సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారు చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు.సమ్మె మూడవ రోజు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఒంటికాలిపై నిలుచుని నిరసన తెలియజేశారు. ప్రధానంగా 6 సంవత్సరాలు పూర్తైన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలని,ఎన్ హెచ్ ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23 ఇంక్రిమెంట్ వర్తించాలని, ప్రతి నెల జీతంతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని,ప్రతి సంవత్సరం 5 ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలకు పరిష్కార హామీ ఇవ్వాలని, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, తమ డిమాండ్లను తీర్చే వరకు శాంతియుతంగా తమ నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం

**డి. హిరేహాల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**


రథోత్సవం కు విరాళ మంద చేస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి

రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీబజార్ లో వెలిసిన లక్ష్మీ నారాయణ స్వామి వారి రథోత్సవం భక్తుల కోలహాల మధ్య అంగరంగ వైభవంగా సాగింది. బుధవారం రాత్రి ఈ ఉత్సవాల్లో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, స్వామి వారి ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆయన ఆలయ కమిటీ అధ్యక్షులు గెల్లి రామరాజు, ఇతర కమిటీ సభ్యులు గెల్లి వాసు, రాజశేఖర్ రెడ్డి, మధు ఇతర ఆలయ కమిటీ సభ్యులకు ఉత్సవాలకు రూ. 10100లు తనవంతుగా బండి తనకుమారుడు వాల్మీకియూత్‌హరీష్‌కుమార్ తోకలిసి విరాళంఅందజేశారు. ఈనేపథ్యంలో కమిటీసభ్యులు, లక్ష్మీనారాయణ లక్ష్మీబజార్ హమాలియూనియన్ ఉపాధ్యక్షుడుగొల్ల నాగరాజు, సభ్యులు బండి గొల్లనాగరాజు, ఆంజనేయులు,తిప్పేస్వామి,గంగాధర, ఆంజనేయులు, భక్తులతోకలిసి స్వామివారిఆలయం లక్ష్మీబజారునుండి అనంతపురం రహదారిలోని రోడ్లు భవనాల అతిథిగృహం వరకు స్వామి వారి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా స్వామివారి రథోత్సవాల్లో భాగంగా కోలాటలు, భరతనాట్యంలాంటి పలుసాంస్కృతికకార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. స్వామివారి రథోత్సవం సందర్భంగా ప్రధాన అర్చకులు నాగభూషణ స్వామి మూలవిరాట్ లక్ష్మీనారాయణ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పలు అభిషేకాలు చేసి మహా మంగళహారతి లాంటి పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. అనంతరం మహిళా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి విష్ణు సహస్రనామం, లలిత సహస్రనామం లాంటి వివిధ రకాల పారాయణం చేశారు.

## వేపులపర్తి యూనియన్ బ్యాంక్ రైతుల వడ్డీ రాయితీ ఎక్కడికి వెలుతుంది...?

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

మండలంలోని వేపులపర్తి యూనియన్ బ్యాంకు లో ఘరానా మోసం రైతులు తమ క్రాప్ లోన్ రెన్యువల్ కోసం వెళ్తే అక్కడ రైతులు రెన్యువల్ చేసుకున్న తర్వాత ప్రభుత్వం నుండి అందే ప్రభుత్వ రాయితీ రైతులకు అందకుండా ఘరానా మోసాలకు దళారులు బ్యాంక్ అధికారులు తెర లేపుతున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్న సోమవారం వరకు రైతుల నుండి అసలు వడ్డీ కట్టించుకొని ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీని రైతు అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ చేసే అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు యూనియన్ బ్యాంక్ వద్ద ధర్నా చేయడంతో రైతులు తమ క్రాప్ లోన్ వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా చెప్పిన బ్యాంక్ అధికారులు రైతులను తప్పుదోవ పట్టించి వడ్డీ కట్టి క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుండి వచ్చే వడ్డీ రాయితీ అందదని సరికొత్త అపోహను అధికారులు దళారులు రైతులకు కలిగించి రైతుల వడ్డీ రాయితీ దండుకొనే ప్రయత్నం గా రైతులను మోసం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు తాము తీసుకున్న క్రాప్ లోన్ సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం నుండి వచ్చే వడ్డీ రాయితీ రైతుల అకౌంట్లో జమ చేయాల్సిన అధికారులు రైతులను తప్పుదోవ పట్టించి దళారులతో కలిసి రైతుకు అన్యాయం చేస్తున్నారన్న విమర్శలు ప్రజలు రైతుల నుండి వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ రాయితీపై మేనేజర్ ను వివరణ కోరగా ఉన్నతాధికారి నుంచి మనకు ఎటువంటి గైడెన్స్ రాలేదని వివరణ ఇచ్చారు సెట్టూరు మండలం మల్కలేడు యూనియన్ బ్యాంకులో రైతులు తమ క్రాప్ లోన్ వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రైతుల అకౌంట్లోకి జమ చేస్తున్నారని వివరణ కోరగా తమకు అలాంటి ఆదేశాలు అందలేదని మేనేజర్ సమాధానం ఇచ్చారు ఇప్పటికైనా శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, ఉన్నతాధికారులు స్పందించి రైతుల వడ్డీ రాయితీ వారికి జమ అయ్యేలాగా చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కంబదూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని చెన్నంపల్లి గ్రామం నందు పౌర హక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీటీ పాఠశాల లో పౌరహక్కుల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహసీల్దారు బాలకిషన్, ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరునికి కల్పించిన హక్కులు,విధులు,బాధ్యతలు పట్ల క్షుణ్ణంగా ఆ గ్రామ వాసులకు వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ,చట్టాలను దుర్వినియోగం కాకుండా,సరైన పద్ధతిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

04ATP30_04ATP30.qxd 30-04-2025 PM 11:12 Page 1



## సేవ్ ఆర్డిటి సేవ్



సేవ్ ఆర్డిటి సేవ్ అనంత పేరుతో ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టిన దృశ్యం

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కొన్ని దశాబ్దాలుగా అనంతపురం జిల్లాలో సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని సమస్త మూత దిశగా పయనిస్తుందని అవేదనతో సేవ్ ఆర్డిటి సేవ్ అనంత పేరుతో ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే సంఘం గౌరవాధ్యక్షులు భోగేశ్వర రెడ్డి జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సేవ్ ఆర్డిటి సేవ్ అనంత అని నినాదాలుచేస్తూ కలెక్టరే కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం కరువు జిల్లాలో ఆర్డిటి ప్రభుత్వ సమాంతరంగా సేవలు అందిస్తుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వ నూతన పాలసీ వల్ల ఆర్డిటి ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆర్డిటి సంస్థల కార్యకలాపాల గురించి కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ డి టి సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని వారు విన్నవించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ వారి కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నారం శెట్టి వెంకటరమణ ,శ్రీకాంత్ ,వెంకటరెడ్డి, బన్సీలాల్ నాయక్, జగదీష్,భాస్కర్, రామచంద్ర ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు డేనియల్ ,ప్రసాదు, అనేకమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చిన మహనీయుడు బసవేశ్వరుడు

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



బసవేశ్వరుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

పుట్టపర్తి (కలెక్టరేట్) , ఏప్రిల్ 30, ప్రభాతవార్త

కాయమే( శరీరం) కైలాసమని చాటి శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకు వచ్చిన మహనీయుడు బసవేశ్వ రుడని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో 894వ బస వేశ్వరుడు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయ సారథి, టూరిజం అధికారి మరియు డిఆర్డీపీడి నరసయ్య తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కడు. ఇతనిని బసవన్న, బసవుడు. విశ్వ గురువుని పిలుస్తారు. అన్నమయ్య, వేమన, వీర బ్రహ్మం భావాలలో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుని కారణమని తెలిపారు. బసవేశ్వరుని జీవిత గాథను పాల్కురికి సోమనాథుడు రచించిన బసవ పురాణం తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయ్యింది, దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు , భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యం, యజ్ఞ యాగాలు మూఢనమ్మకాలు పూర్తిగా వ్యతిరేకించాడు, విగ్రహారాధనను వ్యతిరేకించారు , ప్రజలకు అందు బాటులో ఉండే రీతిగా వచనాలు రాశాడు. వీటిలో సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేది సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించింది. ఇతడు మొత్తం 64 లక్షల వచనాలు కూ కూర్చిన్నట్లు ప్రతీతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారా యణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకట నారాయణ, టూరిజం అధికారి ప్రతాప్, డి ఐ పి ఆర్ ఓ వేలాయు ధం, కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సూపర్డెం ట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు సాంబశివారెడ్డికి ఆస్ట్రేలియాలో ఘన స్వాగతం



ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎన్ఆర్ఐలు

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డి నేటర్ ఆలూరు సాంబ శివారెడ్డికి ఆస్ట్రేలియాలో ఘన స్వాగతం లభించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ గ్లోబల్ ఔట్‌రీచ్ కార్యక్రమాల్లో భాగంగా 30వ తేది బుధవారం సిడ్నీ నగరానికి చేరుకున్నారు. విదేశీ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా చేరుకున్న ఆయనకు సిడ్నీ ఏయిర్ పోర్టులో ఆస్ట్రేలియా వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ చింతల చేరు సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రముఖ నాయకులు లంకెల రాజశేఖ ర్‌రెడ్డి ఏళ్ల అమర్‌నాథ్, గొల్లపల్లి చంద్రమౌళిరెడ్డి, కెవిల్ ఉమేష్, మురారీ చింతల పెద్దిరెడ్డి, ఉమ్మడి మనోహర్, గాయం శ్రీనివాసరెడ్డి, హను మంతరెడ్డి, వరడి రాజేందర్, విజయ్, దేవశేఖర్, బొమ్మాక శివారెడ్డి ఆధ్వ ర ం యలో హృదయ పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలూరుసాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ప్రవాస వైఎస్ఆర్‌సిపి కుటుంబం నుంచి ఇలా ఘనమైన స్వాగ తం పలక డం నాకు గర్వకారణంగా ఉం దన్నారు. పార్టీని ప్రప ంచ వ్యాప్తంగా బలోపేతం చేయడం నా బాధ్యత, ప్రతి ఒక్కరి మద ్దతుతో 2029లో ప్రజల ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావ డమే మనందరి లక్ష్యమన్నారు. ఆస్ట్రే లియాలోని ప్రముఖ నగరాల్లో మే 2 సిడ్నీ, మే 3 మెల్‌బోర్న్, మే 4 బ్రిస్‌బేన్‌లలో మద్దతు దారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీ కంచి కామకోటి పీఠానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం



ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆశీర్వదిస్తున్న పండితులు

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

కంచి కామకోటి పీఠం శ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామిజీ ఆధ్వర్యాన నిర్వహించిన సన్యాస దీక్ష స్వీకరణనామకరణ ఉత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అతిథిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పీఠం తరఫున శ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి మహాస్వామీజీ మంత్రిని పట్టుశాలువాతో సత్కరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల లోనూ అభివృద్ధి పథాన ముందుకుసాగాలని ఆశీర్వవచనాలు అంద జేశారు. కంచి కామకోటి పరం పరలో భాగంగా ఇక నుంచి 71వ కంచి ఉత్తర పీఠాధిపతిగా శ్రీ సత్యచంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామిజీ అధికారికంగా కొనసాగనున్న సంగతి తెలిసిందే.

## రాయల నాటి శిల్ప కళా నైపుణ్యంతో ఆంజనేయుని రాతి కట్టడ గుడి

### గోరంట్ల మండలం చుండూరు వాండ్ల పల్లెలో - ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట హాజరై పూజల్లో పాల్గొన్న హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి.



ఎంపీ పార్థసారధిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు



పూజల్లో పాల్గొన్న ఎంపీ పార్థసారథి.

గోరంట్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కృష్ణదేవరాయల కాలంనాటి ఆలయాలను గుర్తు చేసుకునే విధంగా శిల్పకళ నైపుణ్యంతో రాయల రాజసం ఉట్టిపడేలా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని గోరంట్ల మండలంలోని చుండూరు వాళ్ల పల్లెలో అత్యంత అద్భుతంగా నిర్మించారు. ఆలయ విగ్రహ ప్రతి సహ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జరిగిన వేడుకలకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారధి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యనిర్వాకులు చుండూరు బాలాజీ, డాన్స్ కిష్టప్ప, చుం దూరు నరేంద్ర రాయల్, రాజగోపాల్, బాలు తదితర గ్రామ పెద్దల నేతృతంలో వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బి కే పార్థసారధి ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ నేపథ్యంలో ఎంపీ పార్థసారథి ఆలయంలోని గర్భగుడిలో ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ మెంబర్గా గతంలో పనిచేసిన ప్రస్తుత ఎంపీ బీకే పార్థ సారథి ఆలయ నిర్మాణానికి అప్పట్లోనే టీటీడీ నిధుల నుంచి రూ, ఎనిమిది లక్షలు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి,పులేరు మటం శ్రీనివాసులు, కురుబ మల్లికార్జున, వెంకట రంగారెడ్డి గ్రామస్తులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి స్వేచ్ఛను గౌరవించాలి - పౌర హక్కుల దినోత్సవ సభలో జిల్లా ఎస్పీ వీ.రత్న




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి. ర త్న

నల్లమాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త,

సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా సమానత్వంతో జీవించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని, వాటిని భంగం కలిగించకుండా వ్యక్తి స్వేచ్ఛను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వీ. రత్న తెలిపారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ రత్న హాజరై చట్టాల మీద అవగాహన కల్పించారు. సమాజంలో ఒకరి పట్ల అమానుషంగా ప్రవర్తించడం, వారి ఇంటి ప్రాంగణంలో చెత్త పడవేయడం, దారిలో వెళ్లకుండా అడ్డుకోవడం, దేవాలయం, బార్బర్ షాప్ లకి అనుమతించకపోవడం, రెండు గ్లాసుల పద్ధతిని అమలు చేయడం, దళితుల ఆస్తులను బలవంతంగా లాక్కోవడం, వారిని కులం పేరుతో దూషించి దాడి చేయడం ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రిందకు వస్తాయని ఎస్పి రత్న తెలియపర్చారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్స్ చట్టం కింద నిందితులు శిక్షార్హులవు తారని ఎస్పీ తెలిపారు. ఆడపిల్లలకు వ్యక్త వయస్సు వచ్చాకే వివాహం చేయాలని, మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్య క్రమంలో డివిఎంసి సభ్యులు న్యాయవాది కె. వీరనారా యణ, పుట్టపర్తి డిఎస్పి విజ య్ కుమార్, సి ఐ నరేంద్ర రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సునీత, నల్లమాడ సర్పంచ్ రమావత్ భారతి, ఏపి ఎం గోపాల్, ఓడిసి, అమడగూరు ఎస్సైలు, ప్రజా ప్రతి నిధులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పౌరులు తమ హక్కులను పొందాలి

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోదకుమార్

యల్లనూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సమాజంలోని పౌరులు అందరూ తమ హక్కులను పొందాలని కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడం తో పాటు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసుల పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెలాఖరులో గ్రామాల్లో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరే షన్ డైరెక్టర్ కమలమ్మ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీపీ గంగాదేవి, ఎంపిడిఓ వాసుదేవరెడ్డి, ఇన్చార్జి తహసీల్దార్ శేషరెడ్డి, సర్పంచు శారద, ఎంపీటీసీ శ్రీదేవి విఆర్వో వినోద్, సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ జగజ్యోతి బసవేశ్వరుల జయంతి వేడుకలు

### భక్తులను ఆకట్టుకున్న వీరభద్ర వేషధారి విన్యాసాలు



ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు



ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

అనంతపురం కల్చరల్,, ఏప్రిల్ 30,(ప్రభాతవార్త)

శ్రీ జగజ్యోతి బసవేశ్వరుల జయంతి వేడుకలు అనంతపురం నగరంలో కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకలను బుధవారం అఖిల భారత వీరశైవ మహాసభ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షులు ఎం. జి. రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టవర్ క్లాక్ దగ్గర, ప్రియదర్శిని హెటల్ ఎదురుగా ఉన్న జగద్గురు, సంఘ సంస్కర్త, మహాత్మ శ్రీ బసవేశ్వరస్వామి వారి విగ్రహానికి వీరశైవ సమాజం సభ్యు లు పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం జగజ్యోతి మహాత్మ శ్రీ బసవేశ్వర స్వామి వారి ఛాయాచిత్ర పట్టాన్ని మేళ తాళాల నడుమ ఊరేగింపుగా స్థానిక టవర్ క్లాక్ నుంచి సుభాష్ రోడ్డు, లలితకళా పరిషత్, సప్తగిరి సర్కిల్, పాతవూరు ఐరన్ బ్రిడ్జి మీదుగా శ్రీ పేట బసవేశ్వరస్వామి దేవాలయం వరకు వీరభద్ర విన్యాసాలు, నంది కొళ్ళు ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వీర శైవ సమాజం జిల్లా అధ్యక్షులు ఎం. జి. రాజు మాట్లాడుతూ...ప్రతి సంవ త్సరం వైశాఖ మాస శుక్ల పక్షం ఉత్తరాయణం తదియ, అక్షయ తిథి, రోహి ణి నక్షత్రం రోజున విశ్వగురు శ్రీ జగజ్యోతి సంఘ సమస్కర్త మహాత్మ శ్రీ బసవేశ్వరుల జయంతి మహోత్సవాన్ని జిల్లా వీరశైవ సమాజ సభ్యుల తో జరుపుకుం టామన్నారు. అందులో భాగంగా శ్రీ పేట బసవేశ్వర స్వామి దేవాలయంలో బసవేశ్వర స్వామికి రుద్రాభిషేకము, ఆకు పూజ, పుష్పాలంకరణ, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశై వ సమాజ గౌరవాధ్యక్షులు ఎల్ నాగన్న, ప్రధాన కార్యదర్శి గౌళి సతీష్ కుమార్, కోశాధికారి జి. మల్లికార్జున, మఠం తిప్పేస్వామి బి.ధనుంజయ బాబు, బి సుశీల, ఎం ఇందిరా, లింగేశ్వరి, జి.చంద్రశేఖర్, గౌళి బిదుకార్ గంగాధర్, ఏసీ నాగార్జున, జి వీరేష్ , సి రవికుమార్, శివకోటి రాంభూపాల్, చిరంజీవి, విజయ్ కుమార్ చౌదరి, బి. సుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి అండగా ఉంటాం

### - బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పల్లె భరోసా



మంచానపడ్డ కార్యకర్తతో మాట్లాడుతున్న పలె

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పలు కారణాలతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలకు కుటుంబాలకు తాను, పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని బాబాసాహెబ్‌పల్లిలో గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్త గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించారు. గంగాధర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. బసప్పగారిపల్లి గ్రామంలో కార్యకర్త వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందాడు. ఇదే గ్రామంలో చల్లా శ్రీరాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికి పరిమితమైన విషయాన్ని తెలుసుకుని వారి ఇళ్ల వద్దకు వెళ్లి అండగా ఉంటామని ఇరువురికి కొంత మేర ఆర్థిక సాయం అందచేశారు. ఎవరూ అధైర్యపడవద్దని స్థానిక తెలుగుదేశం పార్టీ మీ కుటుంబాలకు అండగా ఉంటుందని వారి పల్లె ఆత్మస్థైర్యం నింపాడు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, మాజీ కన్వీనర్ రామానాయుడు, ముసల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాజధానిలో గోరంట్ల"బెస్ట్ యూనివర్సిటీకి... బెస్ట్ మైలేజ్"..!!




సమావేశంలో పాల్గొన్న బెస్ట్ యూనివర్సిటీ టీం.




అవార్డులు అందుకున్న యూనివర్సిటీ సిబ్బంది.

గోరంట్ల, ఏప్రిల్ 2025: ప్రభాతవార్త

బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సతీష్ ధావన్ ఆడిటోరియంలో జరిగిన 2025 అంతర్జాతీయ మేధో సంపత్తి హక్కుల సమావేశం పరిశోధన మరియు అభివృద్ధి మరియు అవార్డుల వేడుకలో బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం ఒక అద్భుతమైన మైలురాయిని సాధించింది. బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం డీన్ మరియు డైరెక్టర్ (పరిశోధన ఆవిష్కరణ) డాక్టర్ రాంగోపాల్ మోపురిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు, పరిశోధన మరియు ఆవిష్కరణలలో సంస్థ యొక్క పెరుగుతున్న జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిని హైలైట్ చేశారు. విశ్వవిద్యాలయం యొక్క అధ్యాపక సభ్యులు అనేక ప్రశంసలను అందుకున్నారు, వాటిలో: అవార్డులు పొందిన ప్రతిభవంతులు వీరే.... అత్యుత్తమ అధ్యాపక అవార్డు: డాక్టర్ అశ్విని, ఉత్తమ ఎమర్జింగ్ ఎడ్యుకేటర్ అవార్డు: నేత్ర, అకడమిక్ ఎక్సలెన్స్ ఇన్ పెడగోగి అవార్డు: జి. స్నేహఅత్యుత్తమ యువ పరిశోధకుడు అవార్డు: శ్రీ సతీష్ భవనాసి మరియు శ్రీ ఆసిఫ్,అత్యుత్తమ అకడమిక్ అచీవ్‌మెంట్ అవార్డు: డాక్టర్ వేణు బి. ఎన్. విద్యా నాయకత్వ అవార్డులో ఎక్సలెన్స్: డాక్టర్ శర్మ, విద్యకు ఉత్తమ సహకారి అవార్డు: డాక్టర్ లావ ణ్యఉత్తమ పేపర్ అవార్డు.ఈ విజయాలు బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం యొక్క విద్యా నైపుణ్యం, వినూత్న బోధన మరియు ప్రభావవంతమైన పరిశోధన పట్ల నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి, ఆవిష్కరణఆధారిత విద్యకు ప్రముఖ కేంద్రంగా దాని స్థానాన్ని పటిష్టం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయండి - ఎమ్మెల్యే కందికుంట



ఏరియా ఆసుపత్రి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే బిల్లులు కాక పనులను మధ్యలోనే ఆపేశారు. పనులు ఆపేసిన విషయాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలుసుకుని బుధవారం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రిభవన నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పనులకు అవసరమైన నిధుల వివరాలు, అధికారులతో అడిగి తెలుసుకున్నారు. నిధులను తనవంతు వచ్చే విధంగా కృషి చేస్తానని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి నూతన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.